6 నమస్తే తెలంగాణ 7
కామారెడ్డి
శుక్రవారం 24
నవంబర్ 2023

# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!






ఆ గట్టున
అందరూ
సీఎంలే

ఈ గట్టునుంటావా?
ఆ గట్టునుంటావా?
నీ ఓటు ఎవరికి?
తెలంగాణమా తేల్చుకో

## కాంగ్రెస్‌ను నమ్మితే..
# చిప్పచేతికే..



మూడు గంటల కరెంటుతో పొలాలు ఎండుడే..

- పంట పండదు..పెట్టుబడీ రాదని రైతుల ఆవేదన
- అప్పులబాధతో మళ్లీ ఆత్మహత్యలు మొదలయ్యే ప్రమాదం
- 10 హెచ్‌పీ మోటర్లు నడ్వవు..
- అదనపు ఖర్చులు పెట్టించాలని చూస్తున్న కాంగ్రెసోళ్లు..
- సీఎం కేసీఆర్ ఇచ్చే 24గంటల కరెంటే చాలు..
- మార్పులు వద్దు.. కాంగ్రెస్‌ను రానివ్వొద్దని స్పష్టం చేస్తున్న రైతాంగం



**ఎవుసానికి** మూడు గంటల కరెంటు చాలు.. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని పంటలు పండించుకోవాలని కాంగ్రెసోళ్లు చేస్తున్న వ్యాఖ్యలపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుత నేతల మాటల్ని వింటున్న రైతన్నలు...పదేండ్ల కిందటి పరిస్థితులే వస్తాయని చెబుతున్నారు. కాంగ్రెస్ హయాంలో సరైన కరెంటు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోయి.. పెట్టుబడికి తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి.. అవి కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఇంకా మదిలోనే ఉన్నాయంటున్నారు. మళ్లీ ఇప్పుడు అధికారంలోకి వచ్చి వాళ్లు ఇచ్చే మూడు గంటల కరెంటుతో పంట పండదు... పెట్టుబడి డబ్బులు కూడా రావని అంటున్నారు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని చెబుతున్న కాంగ్రెసోళ్లకు అవి ఎవుసానికి ఉపయోగిస్తారా? లేదా? తెలుసుకొని మాట్లాడాలని హితవుపలుకుతున్నారు. వ్యవసాయానికి పనికిరాని 10హెచ్‌పీ మోటర్ల పేరిట రైతుల నెత్తిన అదనపు ఖర్చుల భారం మోపాలని కాంగ్రెసోళ్లు చూస్తున్నారని మండిపడుతున్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో 24గంటల కరెంటుతో బీడుభూములన్నీ పచ్చబడ్డాయని, మేమంతా సంతోషంగా బతుకుతున్నామని అంటున్నారు. మార్పులు తెచ్చి మా చావులను కోరే కాంగ్రెస్‌ను రానివ్వబోమని, మా క్షేమాన్ని తలచే సీఎం కేసీఆర్‌నే మళ్లీ గెలిపించుకుంటామని స్పష్టంచేస్తున్నారు. మూడు గంటల కరెంటు, 10హెచ్‌పీ మోటర్లపై రైతులు వెల్లడించిన అభిప్రాయాలు వారిమాటల్లోనే...

- నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 23

### కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పవు..

బీబీపేట్, నవంబర్ 23: కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవు. కర్ణాటకలో ప్రస్తుత పరిస్థితి చూస్తే అర్థమవుతుంది. మూడు గంటల కరెంట్‌తో అర ఎకరం కూడా నీళ్లు పారవు. వ్యవసాయం గురించి అవగాహన లేని రేవంత్‌రెడ్డి మాట్లాడడం మూర్ఖత్వమే. కరెంట్ కష్టాలు తప్పాలంటే, రైతులందరూ సంతోషంగా ఉండాలంటే మళ్లీ కేసీఆర్‌ను గెలిపించుకుందాం.

**-కాశాగౌడ్, రైతు, బీబీపేట**



### కాంగ్రెస్ రైతులను ఆగం చేయాలని చూస్తున్నది..

మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బోరుబావులపై ఆధారపడి వ్యవసాయం చేసుకునే రైతులకు కష్టాలు తప్పవు. గతంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలిసేది కాదు. దీంతో పారిన మడే పారేది. కేసీఆర్ పాలనలో రైతులకు 24గంటలపాటు కరెంట్ ఇస్తున్నారు. ఇప్పుడు రైతులందరం రెండు పంటల పండిస్తున్నాం. రైతులను కాంగ్రెస్ ఆగం చేయాలని చూస్తుంది. రైతులకు కష్టాలు రావొద్దంటే.. కేసీఆర్‌కు ఓటు వేసి గెలిపించాలి.

**-నర్సింహులు, రైతు, మల్కాపూర్**





### రైతులు ఆలోచించాలి..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు కరెంట్ బాధలు తప్పవు. మూడు గంటల కరెంట్ ఇచ్చి 10హెచ్‌పీ మోటర్లు కొనాలంటే రూ.లక్ష వరకు ఖర్చు అవుతుందంట. ఆ పైసలు ఎక్కడి నుంచి తేవాలి. ఇప్పుడు సీఎం కేసీఆర్ పాలనలో 24గంటలపాటు కరెంట్ వస్తుంది. నాణ్యమైన కరెంట్ ఇవ్వడంతో ఏ మోటరు మార్చాల్సిన పనిలేదు. రాత్రి పూట బోర్లు స్టార్ట్ చేసేందుకు పోవాల్సిన బాధతప్పింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ బాధలు తప్పవు. రైతులు ఆలోచన చేయాలి. మేలు చేసే కేసీఆర్‌నే గెలిపించుకోవాలి.

**– ఆర్. నర్సింహులు, రైతు, మల్కాపూర్**

### 10 హెచ్‌పీతో బోర్లు వట్టిపోతయ్..

మా దగ్గర 5హెచ్‌పీ మోటర్లు అయితే మస్తు అవుతుంది. 10హెచ్‌పీ మోటర్లు పెడితే బోర్లలో ఉన్న నీళ్లన్నీ ఒక్కసారికే ఖతం అయిపోతాయి. బోరు వట్టిపోతది. మోటర్లు మోతాదుల పోస్తేనే ఊట సరిగ్గా వచ్చి పొలానికి నీళ్లు పారుతాయి. ఇప్పుడు కొత్తగా మోటర్లు, వైర్లు, స్టార్టర్లు ఇట్ల అన్నీ కొనాలంటే రైతులను ఖర్చు పెట్టించాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు కనిపిస్తున్నది. రైతుల సంక్షేమం గురించి ఆలోచించే కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకొని 24గంటల కరెంట్ తీసుకుందాం.

**- వెంకటేశ్, రైతు, తుజాల్‌పూర్**



### మూడు గంటలతో ఇబ్బందే..

పొలాల దగ్గర 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే రైతులకు పైసలు ఎవ్వరు ఇస్తారు. ఒకవేళ పెట్టినా 10హెచ్‌పీ మోటరకు నీళ్లు సరిపోక అది ఎలాగైనా కరాబైతది. అప్పుడు రిపేర్‌కు పైసలు కావాలె. మూడు గంటల కరెంట్‌తోపాటు 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలని కాంగ్రెసోళ్లు చెప్పే మాటలు వింటే రైతులు ఇబ్బందులుపడక తప్పదు. నాణ్యమైన 24గంటల కరెంట్ కావాలంటే కేసీఆర్‌ను గెలిపించుకోవాలి.


**-ఎల్లయ్య, రైతు, మల్కాపూర్**



### కాంగ్రెసోళ్లకు పోయేకాలమా?

బాన్సువాడ టౌన్, నవంబర్ 23: తెలంగాణ రాక ముందు కాంగ్రెస్ హయాంలో సరిగ్గా కరెంటు లేక, పంటలకు నీరు లేక వ్యవసాయం దండుగైంది. ఎవుసం అంటేనే భయపడి బతుకుదెరువు కోసం రైతు కుటుంబాలు వలస పోయాయి. కేసీఆర్ వచ్చిన తర్వాత 24 గంటల కరెంటుతో సంవత్సరంలో రెండు పంటలకు సరిపడా నీళ్లు ఉంటున్నాయి. కాంగ్రెస్ కాలంలో ఎవుసం ఎవరు చేస్తడు అన్న పరిస్థితి నుంచి ఎవుసం చేయాలిరా అనే పరిస్థితికి వచ్చింది. రైతులంతా తలెత్తుకొని తిరిగేలా సీఎం కేసీఆర్ చేసిండు. రైతులు సంతోషంగా వ్యవసాయం చేయడం ఓర్వజాలని కాంగ్రెస్ నాయకులు మూడు గంటల కరెంటు చాలు, 10హెచ్‌పీ మోటర్లు పెడితే సరిపోతదని అని నోటికొచ్చినట్లు మాట్లాడుతుండ్రు. కాంగ్రెసోళ్లకు పోయేకాలం దగ్గర ఉన్నది. రైతు కన్నీరు మంచిది కాదు.

**- అశ్వన్‌కుమార్, రైతు, బాన్సువాడ**





### ఓటుతో బుద్ధి చెబుతాం..

రైతులు మంచిగా ఉండాలని సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారు. 10 సంవత్సరాల కింద కరెంట్ కష్టాలు ఎంతగానో చూశాం. కరెంటు కోసం రేయనక... పగలనక పొలాల కాడ కాసుకున్న రోజులున్నాయి. కొత్తగా 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలని కాంగ్రెసోళ్లు అంటున్రు. మోటరు కొనాలంటే పైసలు పెట్టాలి కదా. అవి ఎక్కడి నుంచి తేవాలె. మళ్లీ రైతులను అప్పుల ఊబిలో పడేయాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు కనిపిస్తున్నది. రైతుల సంక్షేమం గురించి కష్టపడే సీఎం కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకుందాం.

**- నేతుల చిన్న కొమురయ్య, రైతు, దోమకొండ**

### నువ్వొద్దు.. నీ కరెంటొద్దు.. రేవంత్..



దోమకొండ, నవంబర్ 23: సీఎం కేసీఆర్ అధికారంలో ఉండడంతో 24గంటల నాణ్యమైన కరెంట్ ఉచితంగా వస్తున్నది. ఎప్పుడు కావాలంటే అప్పుడు పొలానికి నీళ్లు పెట్టుకుంటున్నాం. ఇంత మంచిగా వ్యవసాయం నడువంగ ఇప్పుడు కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవు. కాంగ్రెస్ వాళ్లు చెప్పే మాటలు వట్టి మాటలే. మూడు గంటల కరెంట్‌తో అర ఎకరం కూడా నీళ్లు పారవు. వ్యవసాయం గురించి అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు కరెంటు గురించి మాట్లాడడం అవివేకం. కాంగ్రెసోళ్లు 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలని చెబుతుండ్రు. అంత పెద్ద మోటరు పెట్టుకుంటే వ్యవసాయం చేసినట్టే. ఖర్చు చాలా ఎక్కువ ఉన్నది. చిన్న, సన్నకారు రైతులు ఎక్కడి నుంచి తెచ్చి మోటర్లు కొనుక్కుంటారు. కరెంట్ కష్టాలు రావొద్దనుకుంటే, రైతులందరూ సంతోషంగా ఉండాలంటే మళ్లీ కేసీఆర్‌ను గెలిపించుకోవాలి.

**- నిమ్మ రాజనర్సు, రైతు, దోమకొండ**

### మూడు గంటల కరెంట్ సాలదు...



కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంట్ ఇస్తమని గొప్పలు చెబుతుండ్రు. వాళ్లంటున్న మూడు గంటల కరెంట్‌తో మూడు గుంటలు కుడా పారదు. ఎవుసం చేసేటోళ్లు మాకు తెల్వదా.. కరెంట్ ఎంతస్తే ఎంత పొలం పార్తదో. ఎవుసం జేసేటోనికి అంతా తెలుసు. కాంగ్రెసోళ్లు అన్నట్లు మూడు గంటల కరెంట్ సాలదు. యాభై ఏండ్లు పరిపాలన చేసినా ఎవుసం గురించి ఏం తెలుసుకున్నారో అర్థం అయితలేదు. మూడు గంటల కరెంట్ ఇచ్చి, 10 హెచ్‌పీ మోటర్లు కొనాలంటే చాలా ఖర్చు అవుతుందంట. ఆ పైసలు ఎక్కడి నుంచి తేవాలి. ఇప్పుడు సీఎం కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంట్ ఇస్తుండు. నాణ్యమైన కరెంట్ ఇవ్వడంతో ఏ మోటరు రిపేరుకు పోత లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరెంట్ బాధలు తప్పవు.

**- గంగాధర్, రైతు, దోమకొండ**

### కేసీఆర్ ఉంటేనే 24గంటల కరెంటు ఉంటది..



వ్యవసాయానికి మూడు గంటల కరెంటు ఇస్తాం. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోండి అని కాంగ్రెసోళ్లు నోటికొచ్చినట్లు మాట్లాడుతుండ్రు. కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అక్కడి రైతులకు సరిగ్గా కరెంటు ఇవ్వకపోవడంతో వాళ్లు చాలా కష్టాలు పడుతున్నారు. అక్కడ 5 గంటల కరెంటు ఇస్తామని చెబుతున్నా అదీ సరిపోక రైతులు ఇబ్బందులకు గురవుతుంటే.. ఇక్కడ రేవంత్‌రెడ్డి 3గంటల కరెంటు చాలని నోటికొచ్చినట్లు మాట్లాడడం విడ్డూరంగా ఉన్నది. జనానికి ఉపయోగపడే మాటలు చెబితే బాగుంటుంది. సీఎం కేసీఆర్ అధికారంలో ఉంటేనే ఎవుసానికి 24గంటల నాణ్యమైన కరెంటు ఉంటుంది.

**- శివకుమార్, రైతు, దోమకొండ**

### మూడు గంటల్లో దొయ్య కూడా పారదు..



కాంగ్రెస్ నాయకులకు వ్యవసాయం చేస్తే తెలిసేది. మూడు గంటల కరెంట్ చాల్తదా లేదా అనేది. ఎకరానికి ఎన్ని గంటల కరెంటు సరిపోతుందో తెలుసుకొని మాట్లాడాలి. 10హెచ్‌పీ మోటర్లు ఎక్కడి నుంచి తేవాలె. ఏం తాకట్టుపెట్టుకోవాలె... ఏం అమ్ముకోవాలె. కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రైతులందవీ మళ్లీ పాత బతుకులే. ఎప్పుడు కరెంట్ వస్తుందో తెలియదు. వచ్చే కరెంట్‌తో పొలం పారుతుందో లేదో తెలియదు. కేసీఆర్ ఇస్తున్న 24గంటల కరెంట్‌తోనే మాపొలాలు పుష్కలంగా పండుతున్నాయి. కంటినిండా నిద్రపోతున్నాం. మళ్లీ మా కేసీఆర్ సారే ముఖ్యమంత్రిగా రావాలె. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ బాధలు తప్పవు. రైతులు ఆలోచన లేయాలి.

**- క్రిష్ణయాదవ్, రైతు, దోమకొండ**

### కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..



బాన్సువాడ టౌన్, నవంబర్ 23: కాంగ్రెస్ పాలనలో సమయానికి కరెంటు లేక పంటలు ఎండిపోయేవి. ఒక ఎకరం పొలం పారే సరికి కరెంటు పోతుండే, మళ్లీ ఎప్పుడొస్తదో దేవుడెరుగు. కరెంటు వచ్చే సరికి పారిన పొలంలో ఉన్న నీరు ఆవిరయ్యేది. కాంగ్రెస్ కాలంలో రైతుల కష్టాలు చెప్పుకోలేనివి. ఇష్టమున్న టైంలో కరెంటు రావడం, పోవడం, లోవోల్టేజ్ సమస్యలతో బోరు మోటర్లు కాలిపోయేవి. ఒక పంట చేతికి వచ్చే సరికి రెండు లేదా మూడుసార్లు మోటర్లు రిపేరు చేయాల్సి వచ్చేది. నాలుగు నెలల పాటు కష్టపడితే వచ్చే పైసలు మీద మీద ఖర్చులకే సరిపోయేటివి. రైతులు కరెంటు కష్టాలతో పగలనకా రాత్రనకా పొలాలపొంటి తిరిగినప్పుడు కానరాని కాంగ్రెస్ నాయకులు... ఇప్పుడు 24గంటల కరెంటు ఎందుకు? 3 గంటల కరెంటు సరిపోతుందని నోటికొచ్చినట్లు మాట్లాడడం మానేస్తే మర్యాదగా ఉంటది. నా మాటగా చెబుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కావాలని కష్టాలను కొని తెచ్చుకున్నట్లే.

**- అబ్బయ్య, రైతు, బాన్సువాడ**